


నవభూమి

జిల్లా అనుబంధం

29 మే,2025 గురువారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదు

- మంత్రి సీతక్క ఘాటు వ్యాఖ్యలు
- అంగన్వాడి అధికారులు జిల్లా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి
- తప్పుడు సమాచారంపై వార్తలు రాస్తే కేసులు



**కొత్తగూడెం మే 28 నవభూమి ప్రతినిధి:** అంగన్వాడి అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని, అంగన్వాడి అధికారులు జిల్లా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని కలెక్టరేట్ లో బుధవారం నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం అధికారుల సమీక్షా సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ శాఖ పనితీరు మెరుగు కోసం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అంగన్వాడి భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో, పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులు చేతుల్లో ఉందన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు పాఠశాలలను గుర్తించి అంగన్వాడి కేం



ద్రాలను అందులోకి మార్చాలని ఆదేశించా రు.త్వరలోనే అంగన్వాడి ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. అధికారులను క్షేత్రస్థాయిలో పర్యటించాలని, అంగన్వాడి కేంద్రాలలో ఏదైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. కాంట్రాక్టర్లు నాణ్యతలేని ఆహారాన్ని సరఫరా చేస్తే వెంటనే తిరస్కరించాలని సూచించారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన ఆహారం మాత్రమే అందించాలన్నా రు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల అలనా పాలన చూసుకోవడం కోసం క్రష్ కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే అంగన్వాడీ కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు ప్రారంభిస్తామన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, ఆస్తులు తీసుకొని తల్లిదండ్రులను చూడని పిల్లలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సెలవులు అనంతరం అంగన్వాడీ కేంద్రాల ప్రారంభం సెల్ఫీ విత్ అంగన్వాడీ కార్యక్రమాలు చేపట్టాలని,వయోవృద్ధులకు



టేక్ కేర్ సెంటర్లు ప్రారంభించాలని వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. తప్పుడు సమాచారం పై వార్తలు రాస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. మిషన్ భగీరథ శాఖ గురించి: గాలి తర్వాత ప్రజలకు అత్యంత ముఖ్యమైనది నీరు దానిని ప్రజలకు అందించ డమే మనందరి అంతిమ లక్ష్యమన్నారు మంత్రి సీతక్క. మారుమూల ప్రాంత ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని వారం రోజులపాటు మిషన్ భగీరథ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. నియోజక వర్గాల వారీగా మిషన్ భగీరథ ద్వారా చేపట్టిన పనులు నివేదికలు అందించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలి,మిషన్ భగీరథ పనులు సమన్వయానికి ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని



ఎమ్మెల్యే కూనంనేని

నియమించాలన్నారు. తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తితే ప్రజలకు తెలియజేయాలి, ప్రత్యామ్నాయల ద్వారా ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకున్న అధికారులందరికి అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ సతీమణి కాన్పు





కలెక్టర్ కు మిఠాయి తినిపిస్తున్న డి సి హెచ్ ఎస్ రవిబాబు

**కొత్తగూడెం మే 28 నవభూమి ప్రతినిధి:** ఆయన ఓ జిల్లాకు బాస్, ఆయన అనుకుంటే హైదరాబాద్ స్థాయిలో వైద్యం పొందొచ్చు.. కానీ ప్రభుత్వ వైద్యంపై తనకే నమ్మకం లేకపోతే ప్రజలకు ఏం నమ్మకం కలిగిస్తానని అనుకున్నట్లు ఉన్నారు. ప్రభుత్వ వైద్యం బాగుందని నిరూపించేందుకు ఆయన తన సతీమణి కాన్పు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో చేయించారు. ఈ సంఘటన బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ టీ వి వి పి ఆసుపత్రిలో చోటు చేసుకుంది. ఆయన ఎవరో కాదు స్వయానా జిల్లా పరిపాలనధికారి జితేష్ వి పాటిల్. పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తొలి కాన్పులో కూడా మగ బిడ్డనే, ఇప్పుడా బాబుకు అరేళ్లు. బుధవారం రెండో ప్రసవం అనంతరం తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. చాలకాలంగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే



కలెక్టర్ పుత్రోత్సాహం

కలెక్టర్ సతీమణి పరీక్షలు చేయించుకుంటున్నారు. డి సి హెచ్ ఎస్ డాక్టర్.రవిబాబు పర్యవేక్షణలో ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ సరళ, ఇతర డాక్టర్లు కాన్పు చేశారు. సిజేరియన్ అయింది. కలెక్టర్ చర్యతో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచినట్లయింది. కార్పొరేట్, ఇతర పెద్ద హాస్పిటల్స్ ను వదిలి కేవలం సి హెచ్ సి లో కాన్పు చేయించుకోవడంతో ప్రభుత్వ వైద్యంలో కింద స్థాయి వరకు ఎలా బలోపేతం అయ్యాయో ఈ సంఘటన రుజువు చేస్తుంది

# ఘనంగా అంత్యక్రియలు

**ఖమ్మం-నవభూమి:** మదన్‌లాల్ పార్థీవదేహాన్ని డప్పుచప్పుళ్ల నడుమ స్వగ్రామమైన రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి తీసుకెళ్లారు. అక్కడ ప్రజల సందర్శనార్థం ఉంచగా.. వైరా నియోజకవర్గానికి చెందిన నాయకులు, అభిమానులు, బంధువులు, చుట్టుపక్కల గ్రామాలు, తండాల ప్రజలు సందర్శించి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దీంతో ఈర్లపూడి గ్రామం జనసంద్రంగా మారింది. మధ్యాహ్నం అంత్యక్రియల నిమిత్తం పార్థీవదేహాన్ని తరలిస్తుండగా కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు మదన్‌లాల్ పాడె మోశారు. ఆ తర్వాత వైకుంఠ రథంపై పార్థీవదేహాన్ని ఉంచి నిర్వహించిన అంతిమయాత్ర గ్రామ శివారు వరకు కొనసాగింది. వైకుంఠ రథం ఎక్కిన వద్దిరాజు, అజయ్ కడవరకూ సాగారు. గ్రామ శివారులోని వైకుంఠధామంలో కుటుంబ సభ్యులు మదన్‌లాల్ అంత్యక్రియలు పూర్తి చేశారు.మదన్‌లాల్ మరణవార్త తెలుసుకున్న అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు కడసారి చూపు కోసం వైరా నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆయన పార్థీవదేహాన్ని చూసి తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారు.

## తల్లాడ నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న ఎన్ వెంకటకృష్ణ



**తల్లాడ, నవభూమి, మే 28:** తల్లాడ మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఖమ్మం సిసిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఎన్. వెంకటకృష్ణ ను నియమిస్తూ ఖమ్మం సీపీ సునీల్ దత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం తల్లాడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై బి. కొండలరావును సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడి నుంచి ఖమ్మం 3 టౌన్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు.

## ఏగూరి సాల్మన్ రాజ్ చిత్రపటానికి నివాళులర్పించిన సహస్ర హాస్పిటల్ వైద్యులు న్యూరో డాక్టర్ మారుతి బాబు



**తిరుమలాయపాలెం నవభూమి మే 28:** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు ఏగూరి సల్మాన్ రాజ్ ఇటీవల అకస్మికంగా మృతి చెందడంతో బుధవారం పిండిప్రోలు గ్రామంలో ఆయన దశదినకర్మల్లో పాల్గొని ఏగూరి సాల్మన్ రాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన సహస్ర హాస్పిటల్ వైద్యులు న్యూ రో డాక్టర్ డాక్టర్ మారుతి మారుతి బాబు ఈ కార్యక్రమంలో చిరంజీవి వెంకటేశ్వర్లు పప్పుల నాగేశ్వరరావు దామళ్ళ అశోక్ పప్పుల ప్రసాద్ గోపోజి పిచ్చయ్య పదముత్తు సంజీవరావు పిట్టల ఎడ్మిన్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లెందులో ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించిన కమ్మ సంఘం





**ఇల్లెందు టౌన్ మే 28 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని కమ్మ సంఘం నాయకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు కి ఘనంగా నివాళులు అర్పించారు. ఇల్లెందు పట్టణ నడిబొడ్డున బుగ్గవాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భారీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు చాగంటి కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమ్మ సంఘం నాయకులు ఉప్పుగండ్ల రవీందర్, నామా సుధాకర్, కొమ్మినేని రమేష్ (జిట్ రమేష్) జవ్వాజి వేణు, ఆళ్ళ నాగేశ్వరరావు, నున్నా రామకృష్ణ, దమ్మాలపాటి ప్రసాద్, దుద్దుకూరి సుమంత్, దమ్మాలపాటి నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### ■ టీడీపీ నియోజవర్గ ఇంచార్జ్ వంశీ ఆధ్వర్యంలో





**ఇల్లెందు మే 28 నవభూమి ప్రతినిధి:** యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా స్థానిక బుగ్గవాగు దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు అని కొనియాడారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి, మండల వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం, కిలో రెండు రూపాయలకే బియ్యం అందించి తెలుగు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి అనే సంకల్పమే ఎన్టీఆర్ ది అన్నారు. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలమూరి బాలకృష్ణ, దేశవ శ్రీహరి, సీనియర్ నాయకులు శాంతి వారి, కారు నరసన్న, అయ్యోరి నాగరాజు, సల్మాన్ రాజ్, దగ్గుల లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల ఇంటికి వెలుగు, ఆడపిల్ల పుడితే పండుగ చేసుకోవాలి

### ■ స్పెషల్ ఆఫీసర్ ధనసరి పుల్లయ్య




**తిరుమలాయపాలెం నవభూమి మే 28 :** అమ్మాయి పుడితే ఇంటిల్లిపాదీ పండుగ చేసుకోవాలని, అదృష్టం ఉన్నవాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడతారని తిరుమలాయపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ ధనసరి పుల్లయ్య అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆడపిల్ల జన్మోత్సవ వేడుకలను కన్నుల పండుగగా, ఘనంగా నిర్వహించారు. పిండిప్రోలు గ్రామానికి చెందిన షేక్ నసీమా మైబు పాషా కు ఇటీవల ఆడపిల్లకు జన్మనివ్వగా.. మండల స్పెషల్ ఆఫీసర్ పుల్లయ్య, ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్ ఆమె ఇంటికి వెళ్లి మిఠాయి బాక్స్, పండ్లు, ధ్రువపత్రం, చిన్నారికి నూతన దుస్తులు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో తల్లితోపాటు భర్త మైబ్ పాషా నీ వారి అత్త,మామలను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ పుల్లయ్య మాట్లాడుతూ...ఆడపిల్లలు జన్మిస్తే తల్లిదండ్రులు భారంగా కాకుండా, వరంలా భావించాలని అన్నారు. ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఎంపీడీవో ఎస్.కె సిలార్ సాహెబ్,ఏవో నా రెడ్డి సీతారామరెడ్డి, ఎ సీడీపీఓ ఉదయశ్రీ, సూపర్వైజర్ ఎం సావిత్రి, టి సావిత్రి టి లక్ష్మి అంగన్వాడీ టీచర్స్ పప్పుల కవిత సాలే విజయ రాణి పూజల కేతమ్మ సాలె రాధా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలు సాధనకు కృషి చేయాలి





**ఏన్కూరు, నవభూమి మే28:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి నాయకులు కోరారు. ఆయన103 వ జయంతి వేడుకలను ఏనుకూరులో బుధవారం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్ ఆధ్వర్యంలో నాయకులు ,కార్యకర్తలతో కలిసి ప్రధాన సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ హయాంలో అన్ని సామాజిక వర్గాలను కలుపుతూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత ఎన్టీఆర్ దక్కిందని గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వం వైభవం తెచ్చేందుకు ప్రతి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభిమానులు గుత్తా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆర్ ఎం వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కోవెల శ్యామల,కొనకంచి రామకృష్ణ, తోట రాధాకృష్ణ, తాళ్లూరి అప్పారావు,సాయిలు నాగయ్య, మేడ ధర్మారావు, ఆర్ ఎం రామయ్య, కరణం ప్రసాద్, తాళ్లూరి నవీన్, మాదినేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు





**మణుగూరు మే 28 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్న నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం సంతోషమని పార్లమెంటరీ కమిటీ సభ్యులు వాసిరెడ్డి చలపతిరావు అన్నారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకునిగా, పేదల పాలిట పెన్నిధిగా, రైతన్నలకు అండగా, కార్మిక సోదరులకు దన్నుగా, అభిమానులకు ఆరాధ్య దైవంగా, నిలిచిపోతుంది మీ ఘన చరిత్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లీడి లోకేష్, సీనియర్ నాయకులు ముసునూరి చంద్రరావు, సీనియర్ నాయకులు మల్లీడి లాలయ్య, తాత రామారావు, పాలవాది సుధాకర్, మద్దెల భద్రయ్య, ఉప్పలపాటి రాంబాబు, మల్లికార్జున్, దారపనేని హరి, మానుకొండ ఉమాకర్, నందమూరి తారక రామారావు, అభిమాని వేముల లక్ష్మయ్య, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, జి రాము, వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సాంబాయిగూడెం పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మణుగూరు మే 28 నవభూమి ప్రతినిధి:** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో సామాజిక స్పృహ మరియు సామాజిక బాధ్యతతో స్కూల్ గ్రౌండ్ లో మొక్కలను నాటి పలువురికి ఆదర్శంగా నిలిచారు సాంబాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంబాయిగూడెం లో 2001 - 2002 పదవ తరగతి బ్యాచ్ (స్కూల్ మొట్టమొదటి పదవ తరగతి బ్యాచ్) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ బ్యాచ్ ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ ఆనాటి విద్యార్థుల సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పవిత్ర స్నేహానికి చిహ్నమని అన్నారు. జీవితంలో కడవరకు నీడల మనల్ని కనిపెట్టుకొని ఉండేదే స్నేహం అన్నారు. 24 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు తమ యొక్క పాత తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. గురువుల యొక్క పాత్ర జీవితంలో ఎంతో ఉంటుందని, గురుదక్షిణగా వారిని ఈ సందర్భంగా గౌరవించుకోవడం తమ అదృష్టమని అనుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్, ఎన్ సత్యనారాయణ, ఎస్ శ్రీను, ఆర్ శ్రీను, షేక్ షాబుద్దీన్, శుద్ధపల్లి చెన్నారెడ్డి లను ఘనంగా పూలమాలలతో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ పదవ తరగతి బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు కే దీపక్, ఎండి శంషుద్దీన్ డి వీరభద్రం, పులిగిల్ల అశోక్, కే నరేష్, పి నవీన్, బి సంజీవ, పి సాయిబాబు, జయ, సాయిబాబు, సచ్చ గిరి, వరప్రసాద్, ఎస్కే ఖలీల్, ఎస్కే రఫీ, కృష్ణకుమారి, సరిత, ఏ సతీష్, జి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

## మణుగూరు బంగారం షాపులో చోరీ చేసిన అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

■ వివరాలు తెలిపిన డిఎస్పి వంగా రవీందర్







**మణుగూరు మే 28 నవభూమి ప్రతినిధి:** ఈనెల 23న మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో మణుగూరు మెయిన్ రోడ్ లో గల శ్రీవారి జువెలర్స్ షాపులో ఒక్కరు మాత్రమే ఉండడం గమనించి ఒక వ్యక్తి మాస్క్ వేసుకొని షాపు లోపలికి వెళ్లి, షాప్ లో పనిచేస్తున్న ఆమెతో మాటల్లో పెట్టి షాపులో నుండి బంగారు ఆభరణాలు సుమారు132 గ్రాముల గల బాక్స్ ను దొంగిలించడం జరిగింది. షాపు యజమాని దేవతా శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై మేడప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ రామారావులు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం సీసీటీవీ ఫుటేజీ, లాడ్జిలు వెతకడం ప్రారంభించామని, ఈ క్రమంలో నిన్న 27న ఎస్సై మేడ ప్రసాద్ తన సిబ్బంది రామారావు, కొర్ర బాలు లతో హనుమాన్ టెంపుల్ దగ్గర్లో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి పోలీసు వారిని చూసి భయపడి పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని వెంబడించి, పట్టుకొని విచారించగా తన పేరు గొర్రెల సత్యనారాయణ, ఊరు ఆకివీడు, భీమవరం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వాడని చెప్పి తాను మణుగూరు శ్రీవారి జువెలరీ షాప్ లో చేసిన దొంగతనం ఒప్పుకొని అందులో నుండి తీసిన బంగారం చైన్లు -6, నల్లపూసల గొలుసు-1, బేబీ రింగ్స్ 5, సుమారు 132 గ్రాముల బరువుగలవి తీసి చూపించినాడు. అంతేగాక తాను అంతకుముందు వరంగల్ సాయి గణేష్ జువెలరీ షాపులో దొంగతనం చేసిన చిన్న చిన్న బంగారం చెవి కమ్మలు 20 జతలు సుమారు 30 గ్రాములు కూడా చూపించినాడు. గొర్రెల సత్యనారాయణ సుమారు 35 పైగా రెండు రాష్ట్రాలలో బంగారు షాపులలో దొంగతనం కేసులు నమోదు అవ్వడం జరిగింది.
మణుగూరు, వరంగల్ తో పాటు తిరుపతి, కర్నూల్లో కూడా దొంగతనాలు చేసినట్టు నేరాలు ఒప్పుకోవడంతో ఈరోజు నిందితున్ని మణుగూరు కోర్టులో హాజరపరిచామని, కేసు ఛేదించిన బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై ప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ రామారావు మరియు మణుగూరు సిబ్బంది రామారావు, బాలు సిసిఎస్ సిబ్బంది వెంకట్ నారాయణ, విజయ్ లను మణుగూరు డిఎస్పి అభినందించారు. ఇటీవల కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున ఎవరైనా ఊరు వెళ్తున్నప్పుడు పోలీస్ లకు తెలియజేయాలని, అదేవిధంగా ఇంట్లో విలువైన వస్తువులు, ఆభరణాలు లేకుండా చూసుకోవాలని, ప్రజలందరూ వారి ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు

## కొండరెడ్ల అభివృద్ధికి కృషి చేస్తా

■ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్







**అశ్వారావుపేట టౌన్ మే 28 నవభూమి:** బుధవారం నాడు అశ్వరావుపేట మండలం తిరుమల కుంట గ్రామములో కొండ రెడ్ల గిరిజనులను కలిసి వారికి కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు తప్పనిసరిగా పీఎం జన్మన్ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని, సొంత స్థలము ఉన్న కొండరెడ్ల కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం కింద ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని, ఈనెల 31 వరకు సర్వే ఉంటుందని,వారంరోజుల్లో ప్రతి ఒక్క కొండ రేడ్ల కుటుంబాలకు శాంక్షన్ పత్రాలు ఇచ్చి మూడు నెలల్లో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామని అన్నారు. నిరుద్యోగులైన కొండ రెడ్ల గిరిజన యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి రుణాలు అందేలా చూస్తామని, పోడు పట్టాలు ఉన్న కొండరెడ్ల గిరిజన రైతులకు ఇందిరా గిరి జలవికాసం పథకం ద్వారా బోరు మోటారు డ్రిప్ ఇరిగేషన్ కనెక్షన్లు ఇప్పించి ఆయిల్ ఫామ్స్, వెదురు, మునగ చెట్లు పెంపకం చేపడతామని, అంతర్ పంటలుగా పండ్లు కూరగాయలు మరియు ఇతర ఆకుకూరలకు సంబంధించిన పంటలు వేసుకోవచ్చని అన్నారు. కొండరెడ్ల విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా గురుకులంలో ఆశ్రమ పాఠశాలలో సీట్లు ఇప్పిస్తామని, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఒక సంవత్సరం కాలేజీ ఫీజు లేదా లాప్టాప్ అందిస్తామని అన్నారు. మొదటి సంవత్సరం బీటెక్ చదువుతున్న ధనలక్ష్మికి సోమవారం నాడు లాప్టాప్ ఐటీడీఏ ద్వారా అందిస్తామని, నిరుద్యోగులైన కొండరెడ్ల యువతీ యువకులకు వారే సొంతంగా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మహిళలకు కుట్టు శిక్షణలు, యువకులకు సెల్ఫోన్ రిపేర్లు, ఆడియో వీడియో శిక్షణలు యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఉచితంగా ఇప్పిస్తామని, ఎప్పుడైనా జాబ్ మేళాలు నిర్వహించదలచినప్పుడు తప్పనిసరిగా కొండరెడ్ల గ్రామాలలో తెలిసే విధంగా చర్యలు చేపడతామని నిరుద్యోగులైన యువతి, యువకులు తప్పనిసరిగా జాబ్ మేళాలో పాల్గొని ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. తిరుమల కుంట గ్రామములో మంచినీటి సమస్య మరియు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, కమ్యూనిటీ హాల్ కావాలని గ్రామస్తులు కోరగా ఏఈ ల ద్వారా సర్వే చేయించి దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయించి తప్పనిసరిగా గ్రామస్తులు కోరిన విధంగా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, అశ్వరావుపేట ఎంపీడీవో ప్రవీణ్, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ మదన్, తిరుమల కుంట పంచాయతీ సెక్రెటరీ కార్తీక్, పోతిరెడ్డిగూడెం వినాయకపురం పంచాయతీ సెక్రెటరీ సందీప్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదనపు పౌర సంబంధాలు అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడమైనది.

# యోగాతో ఆరోగ్య సమస్యల నుండి రక్షణ, ఆరోగ్యం పదిల

**తిరుమలాయపాలెం నవభూమి మే 28:** 11 వ అంతర్జాతీయ యోగా డే జూన్ 21 2025 దశాబ్ది కార్యక్రమములో భాగంగా ఈరోజు శాంతినగర్ జిల్లా పరిషత్ పాఠశాల నందు ఉదయం 7 గ.లకు రిటైర్డ్ ఉద్యోగులతో యోగా కార్యక్రమము చేసినాము 25 మంది ఉద్యోగులు హాజరయినారు ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యాధికారి . దశరథ్, ఫార్మాసిస్ట్ యస్. ప్రకాష్, . క్రాంతికుమార్, యోగా శిక్షకులు . శ్రీకాంత్, ప్రసన్న,ఆశా వర్కర్స్ నాగమణి, రమణ, శశిరేక, విజయ్, పాల్గొన్నారు రెండవరోజు ఈ రోజు ఆయుర్వేదిక్ వైద్యాశాల నందు ఔషాద మొక్కలు తమలపాకు , తులసి, మందార, నాటినారు ఆయుర్వేదిక్ వైద్యాశాలకు వచ్చు రోగులతో యోగ చేయించినారు ఆయుర్వేదిక్ వైద్యాశాల ఫార్మసిస్ట్ యస్. ప్రకాష్, . క్రాంతికుమార్, యోగా ఇన్స్ట్రక్టర్ శ్రీకాంత్, ప్రసన్న, పాల్గొన్నారు










# మహనీయుడు ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

## అజ్మీర హరినాయక్, వెగ్గలం సత్యనారాయణ

**కామేపల్లి,నవభూమి, మే 28 :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూ రి తారక రామారావు సేవలు ఎన్నటికీ మ రువలేనివని టిడిపి మండల నాయకులు అజ్మీర హరి నాయక్, వెగ్గలం సత్యనారా యణ అన్నారు.మండల కేంద్రమైన కామే పల్లిలో బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమా ల పార్టీకి,ప్రజలకు చేసిన సేవలను కొని యాడారు.ఎన్టీఆర్ మహనీయుడని అ న్నారు.ఆయన ఆశయ సాధనకు తెలుగు తమ్ముళ్లు కృషి చేయాలని పిలుపునిచ్చా రు.ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో ఆ పార్టీ నాయకులు అజ్మీర శంకర్, అజ్మేరా శ్రీను తదితరులు పాల్గొ న్నారు.



# జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య

- ప్రశ్నించే గొంతులపై కేసులా
- సమాధానం చెప్పలేక ఎదురుదాడులు
- భద్రాచలం రామాలయ ఈవో, కొంతమంది ఆలయ అధికారులు తీరుపై సమావేశం
- దాడులను ఖండించిన జర్నలిస్టుల ఐక్యవేదిక







**భద్రాచలం మే 28 నవభూమి ప్రతినిధి:** గత కొంతకాలంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కార్యనిర్వహణ అధికారి తీరుపై భద్రాచలం జర్నలిస్టులు అత్యవసర సమావేశం జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నాడు తెలంగాణ హరిత టూరిజం హోటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాత్రికేయులు పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన పాత్రికేయులపై అనేక రకాల బెదిరింపులు, దాడులు చేయడం, కేసులు పెట్టడం సమంజసం కాదని, అధికారులైన, అనధికారులైన ఖండించాల్సిన విషయమేనని, సమస్య పాత్రికేయుని దృష్టికి వస్తే తప్పకుండా వార్త ప్రచురించే హక్కు ఉంటుందని దానిపై వివరణ ఇవ్వకుండా వింత పోకడలు పోవడం ఎవరికీ శ్రేయస్కరం కాదని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణంలో పాత్రికేయులపై గత కొంతకాలంగా జరుగుతున్న వివక్షతను, దాడులను ఆయన ఖండించారు. సీనియర్ పాత్రికేయులు, వెలుగు బ్యూరో మోబగాపు ఆనంద్ మాట్లాడుతూ మీడియా హక్కులను అడ్డుకునే అధికారం ఎవ్వరికీ లేదని, అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోమని, మీడియా ఐక్యత కోసం అందరూ కలిసి కట్టుగా వెళ్లాలని, ఆలయ ఈఓ రమాదేవి వైఖరిపై ఉన్నతాధికారులకు వినతిపత్రం అందచేయాలని, సమస్యను సామరస్యంగా సాధించుకోవాలని కోరారు. హెచ్ఎంటీవీ రిపోర్టర్ తమ్మల రాజేష్ మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయ రంగంకి ఒక విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని అది తెలియకుండా కొంతమంది రిపోర్టర్లను ఇబ్బందులకు గురి చేయడం వారిపై కేసులు పెట్టడం ఎట్టి పరిస్థితుల్లో భావ్యమైన పద్ధతి కాదని, రామాలయ ఈవో ఇష్టానుసారంగా తనకు నచ్చిన వారికి ఒక విధంగా, తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే తప్పు జరిగితే సరిదిద్దుకోవాల్సింది పోయి కేసులు నమోదు చేపించే కుసంస్కారం పద్ధతి మీడియాపై సరైనది కాదని, దీనిపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహణతో పాటు పై అధికారులకు ఫిర్యాదు కూడా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. 99 టీవీ రిపోర్టర్ చెట్టి జస్వంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న ఆనవా యితినీ లెక్కచేయకుండా తన ఇష్టానుసారంగా రామాలయ కార్య నిర్వహణ అధికారి తనకు నచ్చిన వారిని దగ్గర పెట్టుకొని వారికి తలంబ్రాలు ఇచ్చి కొంతమంది పాత్రికేయులకు తలంబ్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రామాలయంలో అనేక అవకతవకలు జరిగాయని, ఆలయంలో పనిచేసే ఓ వేద పండితుడికి సంబంధించి దొంగతనం చేశాడని చెప్పిన ఈవో అతనిపై చర్య తీసుకోకుండా అదే వ్యక్తితో కళ్యాణబ్రహ్మగా గంటల కొలది ఆలస్యంగా కార్యక్రమం నిర్వహించడం అపచారం కాదా అని ఆయన ప్రశ్నించారు. తలంబ్రాల కొనుగోలులో కూడా లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. ఆరోపణ చేస్తే వివరణ ఇచ్చుకోవాలి కానీ పాత్రికేయులను బెదిరించే విధంగా కేసులు పెట్టడం వ్యక్తిగత జీవితాలను ప్రశ్నించే విధంగా నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ విషయంపై జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, ఎస్సీ కమిషన్, హైకోర్టులో ఫిర్యాదులు చేస్తామని, దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన అన్నారు. సీనియర్ పాత్రికేయులు తోట మల్ల బాలయోగి మాట్లాడుతూ పాత్రికేయులపై కేసులు పెట్టడం సమంజసం కాదని, మరోసారి ఇటువంటి సంఘటన జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ పాత్రికేయులు కుప్పాల నాగరాజు, పండా ఆనంద్ లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ అనేక ప్రజా సమస్యలపై తమ పేపర్లలో టీవీలలో ప్రచురిస్తూ సమస్యలను ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న పాత్రికేయులపై కేసులు పెట్టడం పాత్రికేయ రంగాన్నే అవమానించడం అవుతుందని, ప్రభుత్వం, అధికారులు జర్నలిస్టులతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉండగా నేడు అందుకు విరుద్ధంగా కొంతమంది ఇబ్బంది పెడుతున్నారనే వార్తలు రావడం మంచి పరిణామం కాదని, మరోసారి ఇటువంటి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా వారిపై ఉందన్నారు. సీనియర్ పాత్రికేయులు పిల్లి రాజు, తోకల నాగేశ్వరరావు, పోకల శ్రీనివాస్, మా మురళి, రేపాక రామారావు, సంతోష్, బాల కిరణ్ భూక్య రంజిత్, సాయి కౌశిక్, సీనియర్ పాత్రికేయులు యం రామాచారి (నవభూమి దినపత్రిక) మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడిని పెట్టే కేసులను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని, తప్పు జరిగితే సరిదిద్దుకోవాల్సింది పోయి ఎదురు దాడి చేయడం మూర?త్వమని, ఆలయ ఈవో వైఖరి సరైనది కాదని తక్షణమే తన పద్ధతి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. మరో పాత్రికేయుడు రాజేంద్ర వర్ధన్ మాట్లాడుతూ తక్షణమే పాత్రికేయలను ఇబ్బంది పెట్టే రామాలయ ఈవోను బదిలీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశానికి భద్రాచలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో పలువురు జర్నలిస్టులు తమ సమస్యలను స్పష్టంగా వ్యక్తపరిచారు. వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించుతూ, జర్నలిస్టుల ఐక్యత, రక్షణ, గౌరవం, భద్రత చాలా అవసరమని హితవు పలికారు. ముఖ్యంగా భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి, మరియు కొంతమంది ఆలయ అధికారులు వ్యవహార శైలిపై తీవ్ర ఆవేదన వ్యక్త పరిచారు.జర్నలిస్టులపై పెట్టబడుతున్న అక్రమ కేసులపై వ్యతిరేకంగా తీర్మానం చేయగా, ఈ సమస్యలను ఎదుర్కొనడంలో ఒకటిగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎవ్వరైనా జర్నలిస్టులపై అక్రమంగా వ్యవహరిస్తే, వారిపై తగిన చర్యలు తీసుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులతో పాటు వివిధ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు

# పాతకొత్తగూడెం - పెనుబల్లి బ్రిడ్జికి నేడు శంకుస్థాపన

**కొత్తగూడెం మే 28 నవభూమి ప్రతినిధి:** పాత కొత్తగూడెం – పెనుబల్లి మధ్య రూ. 6. 5కోట్లతో నిర్మించనున్న నూతన బ్రిడ్జి కి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ఉదయం 8.00గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఈ ఏర్పాట్లను సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, అధికారులు, సీపీఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, నాయలులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు బుధవారం పరిశీలించారు.



# ఈజిఎస్ నిధుల అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి



**గార్ల, నవభూమి,మే 28**: బినామీ పేర్లతో కూలీ వేతనాలను స్వాహా చేస్తున్న ఈజిఎస్ అక్రమార్కులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గార్ల మండలం మద్ది వంచ గ్రామానికి చెందిన ఈజిఎస్ కూలీలు బుధవారం గార్ల మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి పలువురు కూలీల సంఘం నాయకులు మాట్లాడుతూ మద్ది వంచ గ్రామపంచాయతీ కి చెందిన టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు గత ఏడాది కాలంగా బినామీ పేర్లతో పాటు మరికొందరి కూలీ పేర్లను హాజరు వేసి ఈజిఎస్ నిధులను కైంకర్యం చేస్తున్నారన్నారు. ఇదేమని టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను నిలేస్తే ఏలాంటి సమాధానం చెప్పడం లేదని, ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అవినీతి అక్రమాలకు పాల్పడిన ఈజిఎస్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంపిడిఓ మంగమ్మ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి. మల్లేష్, ఎండి రిజ్వానా బేగం, భాగ్యమ్మ, కేతమ్మ, వసంత, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



**గార్ల, నవభూమి, మే 28:** సంక్షేమ పథకాల అమల్లో రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఘోరం విఫలమైందని, పథకాలను ప్రకటించడం తప్ప ప్రజల దరి చేర్చడం లేదని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జి. సక్రు విమర్శించారు. గార్ల న్యూ డెమోక్రసి పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన రైతు కూలీ సంఘం మండల కార్యవర్గ సమావేశం లో ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు బంధు, రైతులకు బోనస్ ను నేటి వరకు పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో జమ చెయ్యలేదని, వ్యవసాయ సీజనల్ ప్రారంభమవుతున్న నేటికీ పాత రుణాలు మాఫీ కాకపోగా కొత్త రుణాల ఊసే లేదన్నారు. కల్తీ, ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలను అరికట్టాలని, గడువు ముగిసిన విత్తనాలను విక్రయాలు జరిపే డీలర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ల కేటాయింపులో అధికార పార్టీ నాయకుల జోక్యం నివారించాలని సక్రు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ జూన్ 6న వరంగల్ లో నిర్వహించ తలపెట్టిన సదస్సు జయప్రదం చేయాలని సక్రు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మనోహర్, వీరభద్రం, భద్రయ్య, గణేష్, రాందాస్, భద్రాజి, బాబు రావు, మాన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - మే 28:**(నవభూమి ప్రతినిధి)లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 126 - జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ కు చెందిన శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు స్కూల్ కరస్పాండెంట్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థిని, విద్యార్థులు అమూల్య (588), తనుష్ చవాన్ (578), వైష్ణవి (554), సదాఫ్ ఫాతిమా (548),

# ఆంధ్ర టు ఢిల్లీ వయా తెలంగాణ మీదుగా గంజాయి తరలింపు

- 4 కోట్ల విలువైన గంజాయి పట్టుకున్న పోలీసులు
- ఇద్దరు నిందితులు,వాహనం స్వాధీనం
- గంజాయి అక్రమార్కుల ఆస్తులు సీజ్ చేస్తాం
- విలేఖరుల సమావేశంలో యస్పి రోహిత్ రాజ్








**జులురుపాడు, మే 28 (నవభూమి ప్రతినిధి)**:జూలురుపాడు పోలీసులు సి ఐ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులతో కలసి సంయుక్తంగా జరిపిన దాడిలో కోట్ల రూపాయల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలను బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా పోలీస్ అధికారి యస్ పి రోహిత్ రాజ్ వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళ వారం మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సందర్భంలో నాలుగు కోట్ల పదిహేను లక్షల రూపాయల విలువైన ఎనిమిది క్వింటాళ్ల ముప్పై కేజీల నిషేదిత గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాహన తనిఖీలలో హెచ్ ఆర్ 55 ఏ హెచ్ 7375 నంబరు గల ఐషర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా అందులో 830 కేజీల నిషేదిత గంజాయి సుమారుగా 4.15 కోట్ల రూపాయల విలువైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా ఐషర్ వ్యాను కంటైనర్ లో అనుమానం రాకుండా ఒక ప్రత్యేకమైన అర తయారు చేసి ఉంది.అందులో గంజాయిని ప్యాకెట్లను కనుగొన్నట్లు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని తులసిపాక గ్రామం నుంచి నిషేదిత గంజాయిని లోడ్ చేసుకొని భద్రాచలం,కొత్తగూడెం,ఖమ్మం,హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు.నిషేదిత గంజాయిని అమ్మిన,కొనుగోలు చేసిన రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి రవాణాకు ఉపయోగించిన ఐషర్ వాహనాన్ని రెండు మొబైల్ పోన్ లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు. మొత్తం తొమ్మిది మంది నిందితులలో ఏడుగురి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.మంగళ వారం పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ఈ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని అభినందించారు.ప్రభుత్వ నిషేదిత గంజాయి అక్రమ రవాణాను జిల్లా పోలీసులు సమర్ధవంతంగా అడ్డుకుంటున్నారని అన్నారు. 2024 సంవత్సరంలో 112 కేసులలో 8078 కేజీలు,2025 సంవత్సరంలో ఇప్పటివరకు 3002 కిలోల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భద్రాద్రి పోలీసులు సరిహద్దు రాష్ట్రాలైన ఒడిషా రాష్ట్రం మల్కాన్ గిరి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ యంత్రాంగంతో కలసి గంజాయి రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. జూలురుపాడు,టేకులపల్లి పోలీస్ స్టేషన్లలో నమోదైన గంజాయి కేసులలో సారపాక,కామారెడ్డి జిల్లాకు చెందిన గంజాయి అక్రమ వ్యాపారం చేస్తూ సంపాదించిన నిందితుల ఆస్తులను కోర్టు ద్వారా సీజ్ చేసినట్లు తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకుంటున్న పోలీస్ సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. విలేఖరుల సమావేశంలో జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,స్పెషల్ బ్రాంచ్ సి ఐ శ్రీనివాస్,సిసిఎస్ సి ఐ రమాకాంత్, స్థానిక ఎస్సై బాదావత్ రవి, అన్నపురెడ్డి పల్లి యస్ ఐ చంద్ర శేఖర్,సి సి యస్ ఎస్సై ప్రవీణ్, స్థానిక ఏ యస్ ఐ మల్లయ్య,హెడ్ కానిస్టేబుల్ దయానంద్,కానిస్టేబుళ్లు వెంకట్,కృష్ణ, సురేష్, కోటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా యన్ టిఆర్ జయంతి వేడుకలు



**ఎర్రుపాలెం,నవభూమి,మే 28 :** ఏర్రుపాలెం మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఉమ్మడి రాష్ట్ర మాజీముఖ్యమంత్రి,తెలుగుజాతి గుండెల్లో కొలువైన విశ్వవిఖ్యాతనట సార్వభౌముడు నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలనుగురువారం మండలం వ్యాప్తంగా తెలుగుదేశం నాయ కులు,కార్యకర్తలు,అభిమానులు ఘనంగా జరుపుకున్నారు.మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటా నికి పూలమాలలువేసి పార్టీజెండా ఎగర వేసి స్వీట్లుపంచారు.జమలాపురం,వెంక టాపురం,నారాయణపురం,ఎర్రుపాలెం, రేమిడిచర్ల,అయ్యవారిగూడెం,ఇనగాలి, తదితర గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుస్వీట్లుపంచి అన్న నందమూరి తారకరామారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.జమలాపురం ఎస్సీ కాలనీ,ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న ఎన్ టి ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలుగు వారికి ప్రత్యేకమైన గుర్తింపుతెచ్చినమహనీయుడునందమూరితారకరామారావుఅనిమహిళలు,బడుగు బలహీనవర్గాలసంక్షేమానికికృషి చేసారని కొనియాడారు.కిలో రెండు రూపాయ లకు బియ్యం,పక్కాఇల్లు,జనతా వస్త్రాలు ఇచ్చి పేదవారి మనసులో తన స్థానాన్ని సుస్థిరపరచుకున్నారని అన్నారు.ఆమహా నాయకుని అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీ కోసం ప్రతి ఒక్కరూ నడిచి తెలుగు దేశంపార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గోసు రామారావు,బండారు





అప్పారావు,కృష్ణా రావు,జగన్,సత్యనారాయణరెడ్డి,వాసిరెడ్డి శివకుమారి,మూల్పూరిగోపీనాథ్,పిరాజా, వీరమాచినేని వెంకట కృష్ణారావు,మేడ భాను ప్రతాప్,సువారపుహనుమంతరావు ,శివయ్య,అజ్మీర వెంకటేశ్వర్లు,ఎర్రగుంట శ్రీనివాసరావు,వేముల రమేష్,రూపవతు నందియా,బాలాజీ,కందుకూరి ప్రభాకర్, ఏసుబాబు,ఏసు,దేవరకొండ నాగభూషి, ముప్వ రమేష్,లక్ష్మయ్య,మస్తాన్,ఎన్టీఆర్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గార్ల మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**గార్ల, నవభూమి,మే 28:** బిజెపి గార్ల మండల కమిటీ ఎన్నిక బుధవారం బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వల్లభ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు యాప సీతయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా నక్క శివ కృష్ణ, ప్రధాన కార్యదర్శి గా దామర్ల సుభాష్, ఉపాధ్యక్షుడు గా బానోతు హరికృష్ణ, సహాయ కార్యదర్శులు గా గొనె సాయి కృష్ణ, వీరియా నాయక్, గుగులోతు రాం బాబు, వీరస్వామి లతో పాటు మరో 35 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్, ఇల్లందు కో కన్వీనర్ తోడేటి నాగరాజు, మండల మాజీ అధ్యక్షుడు జంపాల శీను నియామకపు పత్రాలను అందజేశారు.

## మదన్ లాల్ చిత్ర పటానికి నివాళులర్పించిన

### బిఆర్ఎస్ నాయకులు



**భద్రాచలం మే 28 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ గారి మృతి పట్ల భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. అంబేద్కర్ సెంటర్లోని ఆఫీస్ వద్ద మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. దీనివల్ల అర్పించిన వారిలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, రావూరి రవి కిరణ్, చిట్టి మల్ల అనిల్ కుమార్, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, మహిళా విభాగం నాయకులు రవికుమారి, ప్రియాంక, యువజన విభాగం నాయకులు కొల్లిపాక శివ,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

## 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

**కొత్తగూడెం మే 28 నవభూమి ప్రతినిధి:**కొత్తగూడెం ఏరియా జిఎం కార్యలయం లోని కాన్ఫరెన్స్ హాల్ జూన్ 2న నిర్వహించే 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు, నిర్వహణపై కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి ఏరియాలోని సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో ఎస్ఓటు జిఎం, కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఈఎం) టి.శ్రీకాంత్, సీనియర్ పిఓలు మజ్జి మురళీ, జి. సంఘమిత్ర, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యూ. అభిలాష్, మేనేజ్మెంట్ ట్రైనీ (సివిల్) సుమంత్, సేవకో–ఆర్డినేటర్ సి.హెచ్. సాగర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- ఆలయ అభివృద్ధి కోసం 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలు మంజూరు
- స్వామి ఆశీస్సులతో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు
- ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం












**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 28**: శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగా నంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజలు ఆరాధ్య దైవంగా శ్రీ యోగా నంద లక్ష్మీ నరసింహ స్వామిని కొలుస్తున్నారని తెలిపారు. దేవాలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని దేవాలయంలో నిత్య పూజ నిమిత్తం ఉంచి కళ్యాణ సమయంలో తీసుకొని వచ్చేవారని డిప్యూటీ సీఎం తెలిపారు. శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదంతో తన ఎన్నికల ప్రచారం ప్రారంభమయిందని, ఆ స్వామి వారి ఆశీస్సులతో నేడు ఆలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. దేవాలయంకు కేటాయించిన అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఆలయ పునర్నిర్మాణం పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి కావాలని, స్వామి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రార్థిస్తూ యాగం నిర్వహించామని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలుపగా అధికారులు కొంత ఆందోళన చెందినప్పటికీ, దేవుని కార్యక్రమానికి ఆటంకాలు ఆ స్వామి తొలగిస్తారని భావించామని, అదే విధంగా నేడు వర్షం లేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో ఋతుపవనాలు ముందస్తుగా వచ్చాయని తెలిపారు. ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, 22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 12 వేల 500 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు చేపట్టామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా 12 వేల రూపాయలు పెంచి అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద కూలీలకు 12 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుడిని అరెస్టు చేసిన పోలీసులు

**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 28:** ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో మరోకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు సిద్దిపేట లో అరెస్టు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో ఈ నెల 26న ముగ్గురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన నేపద్యంలో 27వ తేదీ మరొక నిందుతుడు నలువాల అర్జున్ ను సిద్దిపేట జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసుల విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సిహెచ్ ఆర్ వి. ఫణిందర్, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్, సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని



పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# రోస్టర్ రిజిస్టర్ తనిఖీ చేసిన సింగరేణి చీఫ్ లైజన్ ఆఫీసర్



**కొత్తగూడెం మే 28 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని రిక్రూట్మెంట్ సెల్ లో ఈ బుధవారం సింగరేణి ఎస్టి ఉద్యోగస్తులు చీఫ్ లైజన్ ఆఫీసర్ వారి సభ్యుల బృందం తనిఖీ నిర్వహించారు. సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను అంతర్గత మరియు ఎక్స్టర్నల్ పద్ధతిలో భర్తీ కొరకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను ఈరోజు తనిఖీ చేశారు. జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నడెట్ నికోలస్ మాట్లాడుతూ సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్ సభ్యుల బృందం రోస్టర్ తనిఖీపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైసన్ ఆఫీసర్, ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నడెట్ నికోలస్, ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి.నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతులా, కార్పొరేట్ లైజన్ ఆఫీసర్ కె . హతి రామ్, కార్పోరేట్ ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రాంబాబు, కార్పొరేట్ సెక్రటరి బి. రాంసింగ్, రిక్రూట్మెంట్ సెల్ అధికారులు డిజిఎం (పర్సనల్) పి. వేణు గోపాలరావు, పర్సనల్ మేనేజర్ కె .ప్రకాశ రావు, డివైపిఎం డి.నాగేశ్వర రావు, పిఓఏ సిహెచ్ వెంకట రమణ మరియు రిక్రూట్మెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ మంత్రి వనమా



**పాల్వంచ టౌన్ మే 28 నవభూమి ప్రతినిధి:** ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్ మూర్తి బుధవారం పాల్వంచ లోని తన నివాసానికి తిరిగి వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు శ్రీరామ్ మూర్తి నివాసానికి వచ్చి పరామర్శించి ఆరోగ్యం యొక్క ప్రస్తుతం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త! జీలుగు విత్తనాలు వచ్చాయి

**జూలూరుపాడు, మే 28 (నవభూమి ప్రతినిధి)** నిమండల రైతులకు పచ్చిరొట్ట జీలుగు విత్తనములు సొసైటీ లో అందుబాటులో ఉన్నట్లు పి ఏ సి యస్ చైర్మన్ చీమలపాటి బిక్షం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడి పై పచ్చిరొట్ట విత్తనములు గురువారం నుంచి విక్రయించనున్నట్టు తెలిపారు.పచ్చిరొట్ట జీలుగు విత్తనములు 733 బ్యాగులు వచ్చినవి. ఒక్కొక్క బ్యాగు కి 30 కేజీలు,బ్యాగు ధర రూ.4275 ప్రభుత్వం యాబై శాతం రాయితీ ఇస్తుందని రైతులు కేవలం రూ.2137.50 రైతు చెల్లించి గురువారం నుంచి విక్రయించబడునని ప్రకటించారు. విత్తనములు కావలసిన వారు ఆధార్ కార్డు,పట్టాదారు పాసుపుస్తకము జిరాక్స్ పత్రాలతో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారులు యిచ్చిన కూపన్ తీసుకొని సొసైటీ నందు యిచ్చి విత్తనములు తీసుకొనగలరని విజ్ఞప్తి చేశారు.

# నిజాంపేట్‌లో సంఘీభావ ర్యాలీ

**కుత్బుల్లాపూర్ - మే 28:(నవభూమి ప్రతినిధి )**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ డివిజన్లోని హరితవనం కాలనీ నుంచి మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు సంఘీభావర్యాలీనినిర్వహించడమైనది.ఈ సందర్భంగా విజయలక్ష్మి సుబ్బారావు మాట్లాడుతూ పెహెల్గా తీవ్రవాదులు కులాలకు ప్రాంతాలకు అతీతంగా మతాలను బేస్ చేసుకొని విచక్షణ రహితంగా కాల్పులు జరిపి సైనికుల ప్రాణాలను హరించడమే కాకుండా మహిళలను పిల్లలను భయభ్రాంతులకు గురిచేసిన దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ పేరిట భారత దేశ ప్రజలను కాపాడడానికి మరియు సైనికుల్లో స్ఫూర్తిని నింపటానికి సిందూర్ ఆపరేషన్ నీ దిగ్విజయంగా నిర్వహించి దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్ కి సరైన రీతులో సమాధానం ఇచ్చారని అలాగే ఈ ఆపరేషన్ ద్వారాపాకిస్తాన్ మూలాలని సమూలంగా హత మార్చి ప్రపంచానికి తీవ్రవాదాన్ని అరికట్టడంలో భారత దేశ సత్తాను చాటి చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా పాకిస్తాన్ ను ప్రపంచ దేశాల ముందు తీవ్రవాద దేశముగా దోషిగా నిలబెట్టి భారత దేశానికి ప్రపంచ దేశాలు నుంచి మద్దతు కూడగట్టడంలో సఫలీకృతమైన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ ఆపరేషన్ లో అమరులైన సైనికులకినివాళు లర్పిస్తూసంఘీభావంగా ర్యాలీ హరితవనం కలని నుండి కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ వరకు చేరుకొని వేలాది మందితో సంఘీభావం ర్యాలీ నీ ప్రారంభం చేయడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొని దేశ భక్తి చాటుతున్న ప్రతి ఒక్క పౌరునికి బీజేపీ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్న అని అన్నారు.













# అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి

- సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి
- పంచాయతీ కార్యదర్శులు
- ప్రజలకు అందుబాటులో ఉండాలి
- మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, తాసిల్దార్ సుధాకర్



**కామేపల్లి, నవభూమి,మే 28 :** అకాల వర్షాలు, ప్రకృతి వైపరీ త్యాల పట్ల ప్రజలను అప్రమ త్తం చేయాలని మండల స్పెష ల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ జి.శిరీష కోరారు.అకాల వర్షాలు ప్రకృతి వైపరిత్యాల వల్లన కలిగే పరి ణామాల పై కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో బుధవారం నిర్వహించిన స మావేశంలో వారు పాల్గొని ప్ర సంగించారు.అకాల వర్షాల వ ల్లన జ్వరాలు,మలేరియా డెం గ్యూ,అతిసార వ్యాధుల వ్యాప్తి , నివారణ చర్యలు,తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అధికారులు, ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్త లు సంపూర్ణ అవగాహన కల్పిం చి చైతన్య పరచాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు,ఆ శా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.గ్రామాల్లో రోడ్డు పక్కన మురుగు నీరు నిల్వ లేకుండా శానిటేషన్, మురుగు దొడ్డులు,చుట్టూ ప్రక్కన ప్రదేశా లు శుభ్రంగా ఉంచటానికి గ్రా మాల లోని ప్రజలకు అవగాహ న కల్పించాలని సూచించారు. చెరువులు కట్టలు తెగకుండా లష్కర్ లు అందుబాటులో వుండాలని కోరారు,అదే విధం గా ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం యూనిట్లు, భూభారతి చట్టం, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తదితర అంశాలపై మండల స్థాయి అధికారులు ఉద్యోగు లతో నిర్వహించిన సమావేశం లో సమీక్షించారు.పలు సలహా లు సూచనలు కూడా చేశారు. ఈ సమావేశంలో ఏపీవో అద్దంకి శ్రీ రాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఏవో బి. తారా దేవి, మండల పశువై ద్యాధికారి డాక్టర్ జి.నాగులు, మండల పరిధిలోని పంచా యతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**జూలూరుపాడు, మే 28 (నవభూమి ప్రతినిధి):** ముందస్తు గా రుతు పవనాల రాకతో వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న తరుణంలో నకిలీల బెడద నుంచి రైతులను కాపాడటానికి కలెక్టర్ జితేష్ వి పాటిల్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు.అందులో భాగంగా బుధవారం కొత్తగూడెం ఏ డి (వ్యవసాయం) నర్సింహారావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందం మండలంలోని పలు విత్తనాల దుకాణాలను తనిఖీ చేసారు.వ్యాపారుల రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మేలు రకం విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీడి యాక్ట్ ప్రయోగిస్తామని అన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల నుండి మాత్రమే కొనుగోలు చేసి రశీదు పొందాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను,ప్యాకెట్ పై ముద్రించిన వివరాలు కలిగిన వాటిని భద్రపరచాలని సూచించారు.తనిఖీలలో మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్,టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనా రెడ్డి,ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# గంధంపల్లి కొత్తపేటలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి

## పెద్ద ఎత్తున అన్నదానం చేసిన అభిమానులు





**బయ్యారం మే 28 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కమ్మ సంఘం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఇక్కడి రెండు గ్రామాల మధ్య ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ముందుగా నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఎన్టీఆర్ అంటే అందరివాడు అంటూ, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని ప్రతి ఒక్కరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు, పెంట్యాల శ్రీనివాసరావు, తాతా గణేష్, రావి వీరభద్రరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పద్ధతి మార్చుకోవాలి

## పంచాయతీరాజ్ శాఖ పని తీరుపై కూడా మంత్రి సీతక్క ఆగ్రహం




















**కొత్తగూడెం మే 28 నవభూమి ప్రతినిధి:** అధికారులు పద్ధతి మార్చుకోవాలని పంచాయతీరాజ్ శాఖపని తీరు పై కూడా మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కొత్తగూడెం కలెక్టరేట్ లో ఖమ్మం, కొత్తగూడెం జిల్లా పీఆర్ అధికారులతో, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే లతో కలిసి జిల్లా సమీక్ష నిర్వహించారు. మంజూరైన పనులు పూర్తి చేయడంలో ఇంత నిర్లక్ష్యమా టెండర్ లు పూర్తి అయిన పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. వేసవిలో పనులు చేయకపోతే వర్షాకాలంలో చేస్తారా, కొంతమంది గుత్తేదారులకే కాంట్రాక్టులు అంటే కుదరద, మనకోసం కాంట్రాక్టర్లు ఉన్నారా, కాంట్రాక్టర్ల కోసం మనం ఉన్నామా? టెండర్లు పూర్తి అయ్యి పనులు ప్రారంభించని పనులు రద్దు చేయాలని ఆదేశించారు. వారంలోగా పనులలో పురోగతి చూపించాలన్నారు. శాసనసభ్యులు పనుల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని కోరారు. కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయకపోతే వాళ్లను బ్లాక్ లిస్టులో పెడతాం, గిరిజనుల అభివృద్ధికి రోడ్లు, బ్రిడ్జిలు ముఖ్యమన్నారు. హెచ్ ఏ ఎం పథకం ద్వారా ప్రతి గ్రామానికి కనెక్టివిటీ ఉండే విధంగా రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, స్వా తంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలు కోయ సామాజిక వర్గంలో నేను మాత్రమే మంత్రివర్గంలో ఉన్నాను. గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని, నాకు అప్పగించిన శాఖల అభివృద్ధి కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్,శసత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ముసుగులో

# అటవీ సంపద కాజెయ్యడమే బీజేపీ అసలు లక్ష్యం

- ప్రజాస్వామిక హక్కులు కాలరాస్తున్న బీజేపీ నిరంకుశ విధానాలు
- సీపీఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్ సబిత



**ఘట్కేసర్ - మే 28బీ(నవభూమి ప్రతినిధి)** బీజేపీ,మోడీ ప్రభుత్వం పాకిస్థాన్ ఉగ్రవాదుల కంటే భారత దేశమావోయిస్టులనేఉగ్రవాదులుగా,తీవ్రవాదులుగా పరిగణించి ఆపరేషన్ కాగార్ పేరుతోదేశంలోమారణహెూమం కొనసాగిస్తున్నదని,కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్ట బెట్టడం కోసం దేశ పౌరులను చంపడమే బీజేపీ దేశ భక్తిగా కనిపిస్తున్నదని సీపీఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్ సబిత లు విమర్శించారు.బుధవారం ఘట్ కేసర్ సీపీఎం మండల కార్యాలయం సీపీఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాక్ ఉగ్రవాదుల నుంచి దేశ పౌరుల ప్రాణాలను కాపాడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందడం జరిగిందన్నారు .వెంటనే ఆపరేషన్ కాగార్ ను విరమించుకోని.పాక్ ఉగ్రవాద చర్యల నుంచి దేశ ప్రజలను కాపాడే,ఆపరేషన్ సిందూర్వివరాలనుప్రజలకు,పార్లమెంటుకు చెప్పాలని డిమాండ్ చేశారు. పౌరుల ప్రజాస్వామిక హక్కులను కాలరాసే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు నిరుద్యోగ యువత ఎంతో ఆశతో రాజీవ్ యువ వికాస పథకం సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామసభల ద్వారా నేరుగా ఎంపిక చేయాలన్నారు కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు కట్టబెట్ట వద్దన్నారు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేయాలని రాజకీయాలకతీతంగా అర్హులందరికీ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. మండలంలో అకాల వర్షాల వల్ల విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు వైద్యాధికారులు గ్రామాల వారిగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు లిఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడమంచి యాదగిరి కే చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ వద్ద దుమ్మూ..ధూళి

**హైదరాబాద్-నవభూమి:** కందుకూరి మండలం అదే గ్రామంలో సేకరణ జరిగింది కందుకూరు ఆర్డీవో అదేవిధంగా రంగారెడ్డి ఎన్విరాన్మెంటు ఇంజనీరు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త చెన్నకేశవరెడ్డి పాల్గొనడం జరిగింది ప్రజలు రైతులు ఇంకా మైన్ వద్ద పంటలు దుమ్ము ధూళి వస్తున్నదంటూ వ్యతిరేకించారు.

సామాజికవేత్త చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ లోటు బడ్జెట్ ఉన్నది కావున 2016 సంవత్సరం నుంచి కొంత అధ్యయనం చేయడము జరిగినది. రైతుల బోరుబావుల మైంద్రాళ్లు వేయడము వలన రాళ్ళ బోరులో వాడటం వల్ల రైతులకు నీటి సమస్య వస్తున్నది రైతులకు నష్ట నష్టము కలుగుతుందన్నారు. గతంలో ఇక్కడ ఫార్మాసిటీ నిర్మిస్తాను అన్నారు ఇప్పుడు ఫోర్త్ సిటీ ఎక్కడ? అదే విధంగా ఇక్కడ మా భూములు బాగా రేటు వస్తాయి ప్రభుత్వ చర్యల వలన మాకు రేటు రాదు అనిరైతులు ఆందోళన చేశారు మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ సర్ది చెప్పడం జరిగింది. ప్రజలు వద్దు అన్నారు. కాన్సుంట్ మైండ్ ఓనర్ దుమ్ము దూది రాకుండా చూస్తాము రూల్స్ ఫాలో సగం ప్రకారము నడుచుకుంటాము అని హామీ ఇచ్చారు

## శరత్‌ను అభినందించిన యుగంధర్



**ఖమ్మం, నవభూమి మే 28:** కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు యుగంధర్ అన్నారు. బుధవారం రాపర్తి శరత్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం 50వ డివిజన్లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతుందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి కాంగ్రెస్ అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు తీసుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శరత్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**జూలూరుపాడు, మే 28 (నవభూమి ప్రతినిధి):**విశ్వ విఖ్యాత తెలుగు చలన చిత్ర నటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ చౌరస్తా లో గల ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు,అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎన్టీఆర్ 102 జయంతిని పురస్కరించుకొని కేక్ కోసి మిఠాయిలు పంచుకున్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు వడ్డే వెంకటనారాయణ,చలమల్ల గోవిందు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు రాజకీయాలలో సమున్నత స్థానం కల్పించిన ఖ్యాతి ఎన్ టి ఆర్ కే దక్కిందన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, ప్రజా సౌలభ్యం కోసం మండల వ్యవస్థ ఏర్పాటు చేశారని గుర్తు చేసుకున్నారు. ఎన్ టి ఆర్ తోనే రాజకీయ చైతన్యం వచ్చిందని అన్నారు. రాబోయే రోజులలో తెలంగాణలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రోకటి నరసింహారావు, చావా వెంకటేశ్వర్లు,పొదిల రామారావు,కొండెం వెంకటేశ్వర్లు,మోతుకూరి నరేష్,కళ్యాణం రమేష్,సాయిన్ని నాగార్జున రావు,పెంటికల వీరబాబు,సాయిన్ని కృష్ణార్జున్ రావు, సాయిలి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చలో పెద్దపల్లి

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి,మే 28:** తెలంగాణ ఉద్యమకారుల పోరమా ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా లో జరిగే సమావేశానికి అలవాల నుండి ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరారు . పెద్దపల్లి లోని కున్నారం రోడ్, నందన గార్డెన్స్ లో జరుగునున్న ఆత్మగౌరవ సదస్సు సమావేశానికి బయలుదేరిన రాష్ట్ర కమిటీ బృందం. బుధవారం అల్వాల్ లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీని దయానంద్, కొండ స్వామి, గగన్ కుమార్, జగన్ యాదవ్, భాస్కర్, రమేష్

## కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ మే 28 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించుకున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సతీమణి శ్రద్ధ జితేష్ వి పాటిల్ దంపతులకు ఎమ్మెల్యే కూనంనేని బుధవారం ఒక్క ప్రకటనలో శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా జిల్లా కలెక్టర్ దంపతులు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవటం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి, సకల సౌకర్యాలు అందించడానికి తీవ్ర కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాల్వంచ సిహెచ్ సి లో నేడు కలెక్టర్ సతీమణి ప్రసూతి తో పాటు గతంలో మోకాలు శస్త్ర చికిత్స, కవలల గర్భిణీకి నార్మల్ డెలివరీ లాంటి అనేక అరుదైన వైద్య సేవలు అందిస్తున్న పాల్వంచ ఆస్పత్రి సూపర్డెండెంట్, ఆర్ ఎం ఓ, డాక్టర్లు, వైద్య సిబ్బందిని,నిత్యం విద్యా విధాన పరిషత్ ఆసుపత్రులను పర్యవేక్షిస్తూ, సమన్వయం చేస్తూ డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వైద్యులు వైద్య సిబ్బంది మరింత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ మరిన్ని మెరుగైన సేవలను పేదలకు అందించాలని సూచించారు. కలెక్టర్ దంపతుల నవజాత శిశువుకు దీవెనలు అందించారు.

## మానవత్వం చాటుకున్న మేళ్లచెరువు



**ఖమ్మం, నవభూమి మే 28 :** ఖమ్మం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు తన మానవత్వాన్ని మరోసారి ప్రదర్శించారు. కల్లూరు పట్టణం మధిర రోడ్డుకు చెందిన 62 ఏళ్ల కంచర్ల పుల్లారావు ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, వెరికోస్ వేయిన్స్ శస్త్రచికిత్స చేయించుకొని తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ సందర్భంగా బుధవారం పుల్లారావు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని తన చాంబర్లో చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావును కలిసి తన పరిస్థితిని వివరించుకున్నాడు. వెంటనే ఆర్థికసాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు. ఈ ఘటనపై పలువురు మేళ్లచెరువు వెంకటేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు. సమాజంలో మానవత్వానికి జీవం పోసే ఈ విధమైన చర్యలు అందరికీ ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడ్డారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన: హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్



**కుత్బుల్లాపూర్ - మే 28:(నవభూమి ప్రతినిధి)**హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నాడు దాత పెరుముళ్ళ వెంకటలక్ష్మి అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ వారి సహకారంతో పేద విద్యార్థిని దూసీ హర్షితకి 10,000రూఆర్థికసహాయంఅందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు.గాజులరామారం పూరి గుడిసెలో నివాసం ఉంటున్న దూసీ శ్రీను అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా పనిచేస్తూ ఇటీవల విడుదలైన టెన్త్ రిజల్ట్ లో 431 మార్కులు సాధించింది కుమార్తె ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆ కుటుంబం మా ట్రస్ట్ దృష్టికి వాళ్ల సమస్య వివరించడంతో మేము స్పందించి దాత పి వెంకటలక్ష్మి సహకారంతో ఈ రోజు హర్షిత ఉన్నత చదువుల కొరకు ?10,000/- రూ చెక్కు రూపంలో అందించడం జరిగింది. రాబోయే రోజుల్లో హర్షిత చదువుల కోసం ఆర్థికంగా సహాయం అందించడానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాము.

## ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించిన: కాంగ్రెస్ నాయకులు సొంటి పోతున్నా రెడ్డి

**కుత్బుల్లాపూర్ - మే 28:(నవభూమి తినిధి)**స్వర్గీయమాజీముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళు



లర్పించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బు ల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో ఉషా ముల్లపూడి హాస్పిటల్ దగ్గర మహేష్ బాబు ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. అదేవిధంగా జయంతి సందర్భంగా ఏవి రావు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భీమ్ రెడ్డి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్ మరియు పేద పిల్లలకి బుక్స్ , పెన్స్ పంపిణీ చేయడం జరిగినది.

## జ్యోతి నగర్ లో రోడ్డు పనుల పరిశీలించిన కార్పొరేటర్ సునీతా రాము యాదవ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :**గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ లో 42 లక్షల రూపాయలతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రజలకు అవసరమగు రోడ్లు డ్రైనేజీ నిర్మాణంతోపాటు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ బైరు అనిల్, కృష్ణ గౌడ్, కిట్టు, సిద్ధి రాములు, నర్సింగ్ రావు, కావాలి శ్రీనివాస్, హబీబ్, మల్లేష్, రాజా, తోపాటు కాలనీవాసులు డానియల్, జ్యోతి కుమార్ పాల్గొన్నారు.